క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

వలిగొండ: మండలంలోని జాలుకాల్వకు చెందిన క్లెం రాములు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు శనివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, మద్దెల సందీప్, ముగ్గు మత్స్యగిరి, క్లెం వెంకటేష్, కాశీం, భాస్కర్ రెడ్డి, ముగ్గు వెంకటేష్, మచ్చగిరి, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ బ్యాక్‌లాగ్ విద్యార్థులకు మరో అవకాశం

రామన్నపేట: 2019- 20 విద్యా సంవత్సరానికి ముందు డిగ్రీ చదివి బ్యాక్‌లాగ్స్ ఉన్న విద్యార్థులు ఈనెల 12వ తేదీలోగా పరీక్షఫీజు చెల్లించాలని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్వ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

మోత్కూరు: మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన బాసోజు ఉపేంద్రాచారి తల్లి భాగ్యమ్మ ఇటీవల మృతి చెందింది. ఉపేంద్రాచారితోపాటు 7వ తరగతి చదువుకున్న అతడి బాల్య స్నేహితులు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో చిన్న రమేష్, పైళ్ల నరేందర్‌రెడ్డి, బిళ్ల కంటి శివశంకర్, చేబెల్లి నాగన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఆర్థికసాయం అందజేస్తున్న డీలర్లు

బీబీనగర్: మండలంలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బద్దం అంజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కందుల శంకర్, ఎలుగుల రాజయ్య, ఉమదర్శన్‌రెడ్డి, గోసుకొండ సంజీవరావు, అనురాధ, ఉమా రాణి, బాలమణి, బాలునాయక్, లక్ష్మీబాలన్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండలో..



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న బీజేపీ నాయకులు

వలిగొండ: మండలంలోని గోపారాజుపల్లికి చెందిన బీజేపీ నాయకుడు పాలకుర్ల ఆనంద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఆయన దశదినకర్మ సందర్భంగా పీఆర్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ శ్యామ్ సుందర్ రావు ఏర్పాటు చేసిన రూ.10 వేల ఆర్థిక సాయాన్ని స్థానిక బీజేపీ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. వారిలో బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, పోలెబోయిన శేఖర్, రుద్రపల్లి మచ్చగిరి, లింగస్వామి పాల్గొన్నారు.

కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెర్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొమ్ము నర్సింహ శనివారం మృతి చెందాడు. బాధిత కుటుంబానికి కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, నాయకులు నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి, అంబోజు నగేష్, మేడి రామలచ్చయ్య, పెసరికాయల నర్సిరెడ్డి పాల్గొన్నారు.

పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న నీటి తొట్లు

గుండాల: మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు గుండాల మండలంలోని గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాలలో నీటి తొట్లు, పిచ్చి మొక్కలతో నిండిపోయి శిథిలావస్థకు చేరాయి. వేసవి సమీపిస్తుండడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి తొట్లను ఉపయోగంలోకి తీసుకువస్తే జీవాలకు సౌకర్యవంతంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.



మాసాన్‌పల్లిలో నిరుపయోగంగా ఉన్న నీటితొట్టి

నిరుపయోగంగా మహిళా సంఘ భవనం

గుండాల: మహిళా సంఘాల సభ్యుల సౌకర్యార్థం నిర్మించిన మహిళా సంఘం భవనం నిరుపయోగంగా మారింది. గుండాల మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో సమ భావన సంఘాల మహిళల కోసం 2004లో రూ.2 లక్షల ఎంపీ నిధులతో భవనాన్ని నిర్మించారు. భవనాన్ని ప్రారంభించిన కొంత కాలం పాటు మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించారు. ఆ తర్వాత మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంది.



స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న జహంగీర్

వలిగొండ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఎం నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఏ మాత్రం నిధులు కేటాయించకుండా విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మద్దెల రాజయ్య, మాటూరి బాలరాజు, సిర్పంగి స్వామి, గణపతి రెడ్డి, కొమ్మిడి లక్ష్మారెడ్డి, క్లెం సుదర్శన్ రెడ్డి, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కర్ణకంటి యాదయ్య, దుబ్బ లింగం, కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య పాల్గొన్నారు.

మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే లక్ష్యం



మాట్లాడుతున్న దూడల భిక్షంగౌడ్

చౌటుప్పల్: వచ్చే ఎన్నికల్లో మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో బీజేపీ మున్సిపాలిటీ కోర్‌కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డులు, బూత్‌లవారీగా ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వార్డులవారీగా సమస్యలు గుర్తించాలన్నారు. బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కదారి కల్పన అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, మాజీ కౌన్సిలర్ ఆలె నాగరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, మాజీ సర్పంచ్ రమనగోని దీపిక, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, పాలకూర్ల జంగయ్య, బత్తుల జంగయ్య, చినుకని మల్లేష్, వనం ధనుంజయ్య, పిల్ల బుచ్చయ్య, నల్ల అంజయ్య, ఊదరి రంగయ్య, ఇటికాల దామోదర్‌రెడ్డి, కడారి అయిలయ్య, పెద్దగోని జంగయ్య,నల్ల శివప్రసాద్, బాతరాజు ప్రవీణ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్‌గా చింతల దామోదర్‌రెడ్డి



సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

చౌటుప్పల్ : చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్‌గా చింతల దామోదర్‌రెడ్డి తిరిగి నియామకమయ్యారు. శనివారం కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. వైస్‌చైర్మన్‌గా ఉన్న చెన్నగోని అంజయ్యగౌడ్ సహకారశాఖ ట్రిబ్యునల్ తీర్పును ఆధారంగా చేసుకొని ఈనెల 31న చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో దామోదర్‌రెడ్డి ఈనెల 5న హైకోర్టును ఆశ్రయించగా తీర్పు ఆయనకు అనుకూలంగా ఇచ్చింది. దీంతో దామోదర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు.

బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

సింగిల్‌విండో చైర్మన్‌గా తిరిగి చింతల దామోదర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడంపట్ల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం సంబురాలు చేసుకున్నారు. కార్యాయంలో ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, నాయకులు డిల్లీ మాధవరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్, సుర్కంటి రాంరెడ్డి, సుర్వి మల్లేష్, డిల్లీ శంకర్‌రెడ్డి, తొర్పునూరి మల్లేష్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, గుండెబోయిన మల్లయ్య, అల్మాసిపేట కిష్టయ్య, చింతల మహిపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, గంజి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు



భువనగిరిలోని వినాయక చౌరస్తా వద్ద స్వీట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి, చౌటుప్పల్, యాదగిరిగుట్ట, వలిగొండ, రాజాపేట, భూదాన్‌పోచంపల్లి, మోత్కూరు: ఢిల్లీలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో శనివారం భువనగిరిలోని వినాయక చౌరస్తా వద్ద పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు నర్ల నర్సింగ్‌రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు పాల్గొన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మండల, మున్సిపల్ కమిటీ అధ్యక్షులు కడారి కల్పన, కైరంకొండ అశోక్, పాల్గొన్నారు. వలిగొండలో బీజేపీ నాయకులు పటాసులు పేల్చి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, బంధారపు లింగస్వామి, దంతురి సత్తయ్య, రాచకొండ కృష్ణ, కనతల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. రాజాపేటలో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు మేకల రమేష్, నాయకులు పాల్గొన్నారు. భూదాన్‌పోచంపల్లిలో పట్టణ, మండల అధ్యక్షులు డబ్బికార్ సాహేశ్, గుండ్ల రాజు, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, నాయకులు పాల్గొన్నారు. మోత్కూరులో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు చాడ మంజుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ధీటి సందీప్, నాయకులు సజ్జనం మనోహర్, చేకూరి మల్లేష్, జినుకల దశరథ, కొణతం శ్రీకాంత్‌రెడ్డి, అన్నెపు సత్యనారాయణ పాల్గొన్నారు. యాదగిరిగుట్టలో బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచాలు కాల్చుతూ జై భారత్, జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మాజీ మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి భానుచందర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను సామాజిక బహిష్కరణ చేయాలి



చౌటుప్పల్‌లో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు

చౌటుప్పల్: రెడ్డి సామాజికవర్గాన్ని కించపరుస్తూ తీవ్రంగా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సామాజిక బహిష్కరణ చేయాలని పలువురు రెడ్డి సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెడ్డి వర్గీయుల ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమాలు నడిచాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రెడ్డి ఓట్లతో తాను గెలవలేదంటున్న మల్లన్న.. దమ్ముంటే తక్షణమే పదవికి రాజీనామా చేసి తిరిగి గెలవాలని సవాల్ విసిరారు. రెడ్డి జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, ప్రతినిధులు డిల్లీ మాధవరెడ్డి, కందాల జంగారెడ్డి, చింతల సుధాకర్‌రెడ్డి, ఏనుగు మాధవరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, క్లెం శ్రీనివాస్‌రెడ్డి, యానాల రాజశేఖర్ రెడ్డి, మునగాల మహిపాల్‌రెడ్డి, శివాజీరెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, విక్రం రెడ్డి, అంజిరెడ్డి, భగవంతరెడ్డి, ఎడ్ల నవీన్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కుంభం అనిల్‌కుమార్ జన్మదిన వేడుకలు



భువనగిరి ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి తదితరులు

భువనగిరిటౌన్: నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. భువనగిరిలోని ఏరియా ఆస్పత్రిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎస్సీ వర్గీకరణ జాయింట్ కమిటీ చైర్మన్ పులిగిల్ల బాలయ్య, మైనార్టీ నాయకులు మహమ్మద్ షానూర్, మచ్చ నరసింహ, తంగళ్లపల్లి శ్రీనివాస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



రామన్నపేట బస్టాండ్‌లో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

రామన్నపేట: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామన్నపేట ఏఎస్ఐ సురేందర్ అన్నారు. శనివారం రామన్నపేట బస్టాండ్‌లో ప్రజలకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు చెప్పొద్దని సూచించారు. కార్యక్రమంలో కమలాకర్, అజీమత్, కృష్ణమూర్తి, కవిత పాల్గొన్నారు.

జీనియస్ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి

భువనగిరి: పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ పట్టాలు, ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఏఓ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో కేంద్రం వివక్ష



మాట్లాడుతున్న జెల్లెల పెంటయ్య

రామన్నపేట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో వివక్ష చూపారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య ఆరోపించారు. శనివారం రామన్నపేటలో నిర్వహించిన పార్టీ ప్రజాసంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు, వారికి కొమ్ముకాసే పార్టీలకు అధికమొత్తంలో నిధులు కేటాయించి మిగిలిన రాష్ట్రాలకు అన్యాయం చేశారన్నారు. బడ్జెట్‌లో కేటాయింపులను నిరసిస్తూ ఈనెల 10న హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గొరిగె సోములు, కందుల హన్మంత్, బావండ్లపల్లి బాలరాజు, మేడి గణేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఉమామహేశ్వర స్వామి కల్యాణం

బొమ్మలరామారం: మండలంలోని నాగినేనిపల్లిలో గల శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైను రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, దేవస్థాన కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, నాయకులు కొండోజు ఆంజనేయులు, రామిడి జంగారెడ్డి, మామిళ్ల కృష్ణ, మల్లారెడ్డి, బోగ కల్పన వెంకటేష్, బీరప్ప, నర్సింహారెడ్డి, మౌలాన పాషా, సల్ల నర్సింహ, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మోటకొండూర్ మండల కమిటీ రద్దు

మోటకొండూర్: కాంగ్రెస్ పార్టీ మోటకొండూర్ మండల కమిటీని రద్దు చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ, డీసీసీ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ప్రస్తుత మండల కమిటీని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూమండ్ల శ్రీనివాస్, యాదగిరి, వంగాల మల్లేష్, సిద్దులు, కొంతం మోహన్ రెడ్డి, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

గోరీలను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని తాతానగర్‌లో గోరీలను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. గోరీలను కూల్చిన ప్రాంతాన్ని శనివారం పరిశీలించారు. ఆమె వెంట సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేష్, సీపీఎం నాయకులు ఈర్ల రాహుల్, రియాజ్, సాజిత్, భవాని శంకర్, సతీష్, పాల్గొన్నారు.

భక్తిభావంతో మానసిక ప్రశాంతత

రాజాపేట: భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆలేరు బార్ అసోసియేషన్ చైర్మన్ శ్రీ జూకంటి రవీందర్ అన్నారు. శనివారం రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో 475 సంవత్సరాల క్రితం నిర్మితమైన శ్రీ వీర సోమేశ్వర స్వామి దేవాలయాన్ని పునర్ నిర్మాణం చేసిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయాన్ని సందర్శించారు. అదేవిధంగా ఆలయంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ దొంతినేని యాదగిరిరావు, అంజిరెడ్డి ప్రారంభించారు. ప్రముఖ వ్యాపారవేత్త దీపావళి శ్రావణ్ కుమార్, కోటి బాలరాజు, శ్రీధర్ రుత్విక్కులు, పండితులు, పూజారులను సన్మానించారు. కార్యక్రమంలో పగడాల వంశస్థులు శ్రీ పగడాల హరినాథ్, శ్రీశైలం, శివప్రసాద్, సంపత్, సందీప్, శశాంక్, శివశంకర్, వినయ్, శివ సాయి, భోగ హరినాథ్, నాయకులు శ్రీక్లెం కృష్ణ, ఇంద్రారెడ్డి, అచ్యుత రెడ్డి, లింగం, శశి గౌడ్, పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు పూర్తిచేయాలి

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని 16వ వార్డులో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. డ్రైనేజీ నీళ్ల సక్రమంగా వెళ్లక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండీ సాజిద్, షేక్ రియాజ్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎండీ నేహాల్, షాహిద్, మసూద్ తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

చేనేతలకు మెరుగైన పథకాలు అమలు చేయాలి

ఆత్మకూరు(ఎం): చేనేత కార్మికుల సంక్షేమానికి గత ప్రభుత్వం అమలు చేసిన పథకాల కంటే మెరుగైన పథకాలు అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన తిప్పు పథకం , నేతన్న భరోసా పథకం చేనేత కార్మికులకు గతంలో కంటే తక్కువగా లబ్ధి చేకూరుతుందన్నారు. చేనేత సహకార సంఘాలకు 13 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించడం లేదని, అధికారంలోకి రాగానే ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు నోరు మెదపడం లేదని విమర్శించారు.

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

మోటకొండూర్: కుక్క అడ్డు రావడంతో బైక్‌పై నుంచి కిందపడి వ్యక్తికి గాయాలయ్యాయి. మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ శివారులో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో నివాసముంటున్న పటేర్ వీరన్న తన సొంతగ్రామమైన ఆలేరుకు వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చాడు. ఈ క్రమంలో రాయగిరి నుంచి హైదరాబాద్‌కు వెళ్లాల్సి ఉండగా దారి తప్పి మోత్కూర్ రహదారి వైపు వెళ్లాడు. ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి రాగానే, కుక్క అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు. తలకి, చేతికి గాయాలు కావడంతో 108 సహాయంతో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కొనసాగుతున్న గాలింపు చర్యలు

బీబీనగర్: బీబీనగర్ మండల కేంద్రంలో గల పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు భావిస్తున్న మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా ఫిర్జాదిగూడకు చెందిన చంద్రయ్య(60) ఆచూకీ శనివారం కూడా లభించలేదు. రెండు రోజులుగా పోలీసులు గాలిస్తున్నారు. అయితే చంద్రయ్య చెరువులోనే పడి మృతిచెందాడా లేదా ఎక్కడికైనా వెళ్లాడా అనే సందేహాలు పోలీసుల్లో వ్యక్తం అవుతున్నాయి.

అంగన్‌వాడీ కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలు

బీబీనగర్: బేటీ బచావో బేటీ పడావోలో భాగంగా బీబీనగర్ మండలంలోని యాపగానితండాలో శనివారం జిల్లా మహిళా, శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా జెండర్ స్పెషలిస్ట్ నిఖిత, సూపర్‌వైజర్ కరుణ, ఏఎస్ఎం కవిత, అంగన్‌వాడీ టీచర్ కమల పాల్గొన్నారు.

నవాబుపేట రిజర్వాయర్ నింపాలి

గుండాల: దేవాదుల వద్ద ఎత్తిపోతలు ప్రారంభించి గోదావరి జలాలతో నవాబుపేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలంలోని చెరువులు, కుంటలు నింపాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో సాగునీటి సాధనకు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు, మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, పెద్దపడిశాల మాజీ ఉప సర్పంచ్ పోతరబోయిన అంజయ్య, మండల కమిటీ సభ్యులు బత్తిని భిక్షం, ఎండీ ఖలీల్, కొలిచెలిమ అబ్బయ్య పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



వలిగొండ: వర్కట్‌పల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



భువనగిరి: బీఎన్ తిమ్మాపురం గ్రామ పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో



ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..